# RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHOLOGIES

**BASAR, NIRMAL, TELANGANA-504107**

---

## DEPARTMENT OF CHEMISTRY

### OUTREACH PROGRAMME-I (07.11.2016)@BASAR

Department of Chemistry, RGUKT Basar, has successfully conducted three “OUTREACH PROGRAMMES” at Basar (07.11.2016), at Nizamabad (26.11.2016) and at Mudhole (02-12-2016), respectively. The motivation behind this programme is to inspire and educate the students towards the innovation in science and technology. Most of the faculty members of Department of Chemistry and some student volunteers have actively involved in this event in designing, setting up and demonstrating several equipments and glassware related to acids-bases, flame tests for identification of certain metal ions, hydrogen gas evolution demo, blue bottle experiment, preparation of soap,  etc.



# సాధనతోనే పట్టు సాధ్యం

**ట్రిపుల్ ఐటీ రసాయనిక శాఖ అధిపతి వరాల రవి**

బాసర : సాధనతోనే రసాయనిక శాస్త్రంపై పట్టుసాధించ వచ్చని ఐఐఐటీ రసాయనిక శాఖ అధిపతి వరాల రవి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాల్లో పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవి హాజరై మాట్లాడారు. అన్ని శాస్త్రాలకు రసాయనిక శాస్త్రమే మూలమని వెల్లడించారు. ప్రకృతి మొత్తం రసాయనిక శాస్త్రంపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు రసాయనిక శాస్త్రాన్ని అధ్యాయనం చేస్తు అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడంతో పట్టుసాధించవచ్చన్నారు. అదే విధంగా ఆమ్లం, క్షారం స్థితులను ఉదాహరణలతోపాటు ప్రయోగాల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు సైన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్,సుధాకర్, ఏవో రాజేశ్వర్, అసిస్టెంట్ ఇంజినీరింగ్ మామ్మయి సతీశ్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

సమావేశంలో మాట్లాడుతున్న రవి

సాక్షి SAKSHI TELUGU DAILY
Tue, 08 November 2016
epaper.sakshi.com//c/15100710

# OUTREACH PROGRAMME-II (26.11.2016)@NIZAMABAD

ఆంధ్రజ్యోతి 3
ఆర్మూర్
నిజామాబాద్। ఆదివారం 27 నవంబరు 2016
ఆర్మూర్ । నంది పేట । మాక్లూర్

## నేటి నుంచి మామిడిపల్లి అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం

**ఆర్మూర్‌రూరల్:** ఆర్మూర్ మండలం మామిడిపల్లి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం నుంచి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్వ సమాజ్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 41రోజుల పాటు నిత్యాన్నాదాన కార్యక్రమం ఉంటుందని అయ్యప్ప స్వాములు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ అయ్యప్పను పూజించడం ఈజన్మ ధన్యం అవుతుందన్నారు.మాలధారులుకఠినసియ మాల తో అయ్యప్ప కృపకు పాత్రులు అవుతారన్నారు.

**ఇంటర్వ్యూ**

### సర్కారు సహకారంతో అభివృద్ధి పనులు



కళాశ్రీ సర్పంచ్ ఆలూర్

**ఆంధ్రజ్యోతి:** గ్రామంలో ఇంతవరకు ఎంత అభివృద్ధి జరిగింది?

## బాసర ట్రిబుల్ ఐటీ ఆధ్వర్యంలో సైన్స్ అవేర్‌నెస్ క్యాంప్

**మాక్లూర్:** మండలంలోని మానిక్‌భండార్ శివారులోగల శ్రీచంద్ర టెక్నోస్కూల్‌లో శనివారం బాసర ట్రిబుల్‌ఐటీ ఆధ్వర్యంలో సైన్స్ అవేర్‌నెస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. బాసర ట్రిబుల్‌ఐటీ ఉపకులపతి ప్రొఫెసర్ సిరసాని సత్యనారాయణ ప్రోత్సాహంతో రసాయన శస్త్ర విభాగంలో అధిపతి డాక్టర్ వరాలరవితో పాటు 30 మంది అధ్యాపక బృందం సైన్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహనను పునరుద్ధేశం గావించడానికి వివిధ రకాల ప్రయోగాలు ప్రదర్శించి చక్కని వివరణలు ఇచ్చారు. ముఖ్యంగా బ్లూ బాటిల్‌లో ప్రయోగం ఉదజని వాయువు తయారీ, ఆమ్ల, చరాల గుర్తింపు, నీటి యొక్క కఠినత్వం, చరత్వం కనుగొనుట, సబ్బు తయారీ విధానం, జ్వాల పరీక్ష ద్వారా వివిధ రకాల లవణాలను, అయాన్‌లను గుర్తించుట చేశారు. అలాగే నిమ్మకాయ నుంచి ఎరుపురంగు రావడం, దాదాపు 30 రకాల వరకు ప్రయోగాలను వివిధ రకాల పరికరాలను ఉన్నత తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించి సైన్స్ పట్ల మరింత ఉత్సాహం కలిగేటట్లు చేశారు. డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ కె.పావణి, డాక్టర్ శ్రీపథ్‌రావు, డాక్టర్ డి.శ్రీనివాస్, డాక్టర్ డి.శోభారాణి, డాక్టర్ ఎస్.సుష్మ, డాక్టర్ శ్వేత, డాక్టర్ పి.రాంచంద్రం, డాక్టర్ ప్రశాంత్‌రావు, తదితర అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పోల్కం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి సైన్స్‌పట్ల మరింత అభివృద్ధి కలిగే విధంగా క్యాంపులు నిర్వహిస్తున్న బాసర ట్రిబుల్‌ఐటీ అధ్యాపక బృందానికి సహకరించిన ఉపకులపతి సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అధ్యాపక బృందం కృషిని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో చక్కని శాస్త్ర పరిజ్ఞానాన్ని కలిగి దేశ పురోభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పోల్కం చంద్రశేఖర్, ప్రిన్సిపల్ శ్యామ్, ఉపాధ్యాయులు ప్రకాశ్, రాజ్‌కిరణ్, శ్రీనివాస్, ప్రమోద్, తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వరాలరవి

నమస్తే ఆర్మూర్

## సిద్ధారెడ్డికి పురస్కారం హర్షణీయం

**మోర్తాడ్ :** తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నందిని సిద్ధారెడ్డికి తెలంగాణ విశ్వవిద్యాలయం విశిష్టప్రతిభా పురస్కారాన్ని ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల రాజేశ్వర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలంగాణ రచయితలకు గుర్తింపు లభిస్తుండడం సంతోషకరంగా ఉందన్నారు.

## పాఠశాలలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

**ఆర్మూర్ టౌన్ :** పట్టణంలోని విద్యహైస్కూల్‌లో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. 240 మంది విద్యార్థులు 120 రకాల ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రవీణ్‌పవార్, గోపికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రగతి, సందీప్, తులసీ పాల్గొన్నారు.

ఆదివారం 27 నవంబర్ 2016 | నమస్తే తెలంగాణ | 7 నిజామాబాద్

n

## సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్లు

మాక్లూర్ : మండలంలోని మానిక్‌బండార్ లోని శ్రీచంద్ర పాఠశాలలో శనివారం ట్రిపుల్ ఐటీ ఆర్‌జీయూకేటీ బాసర ఉప కులపతి డాక్టర్ సిరసాని సత్యానారాయణ ప్రోత్సాహంతో రసాయనశాస్త్రం విభాగాధిపతి, (ఆర్ అండ్ డీ)డాక్టర్ వరాల రవి ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం సైన్స్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు రసాయన శాస్త్రం,దాని అనుబంధ శాస్త్రాలపై కోరవడుతున్నా అవగాహనను పునరుత్తేజం కల్పించుటకు ప్రయోగ పూర్వకంగా అవగాహన సదస్సును నిర్వహించమన్నారు. కార్యక్రమంలో శ్రీచంద్ర పాఠశాల డైరెక్టర్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్లు, డాక్టర్లు పావని, శ్రీపాద్‌రావు, శోభ, సుస్మిత, శ్రీనివాస్‌తో పాటు 30 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేడు సైన్స్‌పై అవగాహన సదస్సు

**ముథోల్, న్యూస్‌టుడే:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాసర ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పదో తరగతి విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు రవివరాల తెలిపారు. కార్యక్రమానికి విద్యార్థులకు ఉదయం 10 గంటలకు ఉన్నత పాఠశాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

Eenadu 02-12-2016

# రసాయన శాస్త్రంపై అవగాహన సదస్సు

**ముథోల్, న్యూస్‌టుడే:** మండల కేంద్రమైన ముథోల్‌లోని ఉన్నత పాఠశాలలో బాసర ఆర్జీయూకేటీ ఉపకులపతి సత్యనారాయణ ఆదేశాల మేరకు రసాయనశాస్త్రంపై అవగాహన సదస్సు



ప్రయోగాల గురించి విద్యార్థులకు వివరిస్తున్న అధ్యాపకులు

నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మైసాజీ హాజరై మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం రసాయన శాస్త్రం విభాగపతి డాక్టర్ రవివరాల, రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు విద్యార్థులకు పలు ప్రయోగాలను చేసి రసాయన శాస్త్రం గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్‌పావని. శ్రీపాదరావు, శోభ, సుస్మిత, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**Eenadu 03-12-2016**



# బాసర ఐఐఐటి ఆధ్వర్యంలో సైన్స్‌పై ఆవగాహన సదస్సు

**మనతెలంగాణ,ముథోల్:** మండలకేంద్రంలోని ఉన్న కస్తూరీభగాందీబాలిక పాఠశాల, ప్రభుత్వఉన్నతపాఠశాల, గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థులకు శుక్రవారం బాసర ఐఐఐటి కళాశాల అధ్యాపకలు ఆధ్వర్యంలో సైన్స్ ఆవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాసర ఐఐఐటికళాశాలలో రసాయనవిబాగ అధిపతి రవివారలతోపాటు 25 మంది అధ్యాపకుల బృందం సైన్స్ ఆవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్‌పట్ల విద్యార్థులకు ఆవగాహన కల్పించడా నికి వివిధ రకాల ప్రయాగాలను నిర్వహించారు. జ్వాల పరీక్ష,నీటికఠిన్యత, ఆమ్లక్షారం వాటి లక్షణాల్లో ఉదజనీ వాయువుతోపాటు వివిధ రకాల ప్రయోగాలనువిద్యార్థుల ముందు ప్రదర్శించారు. వీటిని విద్యార్థులు విధివిధానాలు తెలియజేశారు. సుమారు 35 వరకు ప్రయోగాలపై ఆవగాహన కల్పించారు. ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు ఐఐఐటి అధ్యాపకుల ఆద్వర్యంలో ప్రయోగాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని మండల విద్య అధికారిమైసాజీ అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్‌పవనీ, శ్రీపద్‌రావు, రాంచంద్రం. ప్రశాంత్‌రావు, శోభ, సంధ్యా, శ్వేత, శ్రీధర్‌రెడ్డి, స్పందన తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రయాగం ద్వారా వివరాలను తెలియజేస్తున్న డాక్టర్‌పవనీ

# బాసర ట్రిపుల్ఐటీ ఆధ్వర్యంలో సైన్స్ ప్రయోగాలు



ప్రయోగాల వివరాలను విద్యార్థులకు తెలియజేస్తున్న ట్రిపుల్ఐటీ అధికారులు

**నవతెలంగాణ- ముథోల్**

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాసర ట్రిపుల్ఐటీ ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ అవేర్‌నెస్ క్యాంప్‌ను నిర్వహించారు. బాసర ట్రిపుల్ ఐటీ కళాశాలలో రసాయనశాస్త్రం విభాగ అధిపతి డాక్టర్ రవితోపాటు సుమారు 25 మంది అధ్యాపకబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వివిధ రకాల ప్రయోగాలను చేసి చూపారు.జ్వాల పరీక్షల, నీటికాఠిన్యత, ఆమ్లం, క్షారం, వాటి లక్షణాలు, ఉదజనీ వాయువుతోపాటు ఆయా ప్రయోగాలను ప్రదర్శించారు. వాటి విధివిధానాలు వివరించారు. 30 ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పావని, శ్రీపతిరావు, రామచంద్రం, ప్రశాంత్‌రావు, శోభ, సంధ్య విఠల్, స్పందన, శ్వేత, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంపై అవగాహన పెంచుకోవాలి




మాట్లాడుతున్న ట్రిపుల్ ఐటీ సిబ్బంది

**ముథోల్ :** రసాయన శాస్త్రంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని రసాయన శాస్త్రాధిపతి రవి వరాల సూచించారు. శుక్రవారం ముథోల్‌లోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ట్రిపుల్‌ఐటీ బాసర వారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సత్యనారాయణ ప్రోత్సాహంతో రసాయన శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూలకాలు, నీటి కాఠిన్యత, ఆమ్లం, క్షారంతో పాటు సబ్బు తయారీ, పీహెచ్ నిర్ణయించుటపై విద్యార్థులకు వివరించారు. రసాయన శాస్త్రంలో నైపుణ్యాన్ని బయటకు తేవడానికి ఈ కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. ఎంఈవో మైసాజీ, వైద్యులు శ్రావణి, శ్రీపాదరావు, రామచంద్రం, ప్రశాంత్‌రావు, విఠల్, శ్రీనివాస్, ఉపాధ్యాయుడు మురళీగౌడ్ పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో సైన్స్ అవగాహన సదస్సు



విద్యార్థులకు ప్రయోగాన్ని వివరిస్తున్న అధ్యాపకులు

**ముథోల్ :** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బాసర ఐఐఐటీ ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఐఐఐటీ రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రవివారలతో పాటు 25 మంది అధ్యాపక బృందం ఈ సదస్సులో పాల్గొన్నారు. జ్వాలపరీక్ష, నీటి కఠిన్యత, ఆమ్ల క్షారం వాటి లక్షణాలు, ఉదజనీ వాయువుతోపాటు వివిధ ప్రయోగాలను విద్యార్థులకు వివరించారు. సుమారు 35 ప్రయోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమ నిర్వహణ పట్ల ఐఐఐటీ బృందాన్ని ఎంఈవో మైసాజీ అభినందించారు. సదస్సులో అధ్యాపకులు డాక్టర్ పవనీ, శ్రీపద్‌రావు, రాంచంద్రం, ప్రశా ంత్‌రావు, శోభ, సంధ్యా, శ్వేత, శ్రీధర్‌రెడ్డి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 03 December 2016
epaper.sakshi.com//c/15100492

# రసాయనిక శాస్త్రంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

ముధోల్, డిసెంబర్ 2(కెఎన్ఎన్)

రసాయనిక శాస్త్రంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని రసాయనిక శాస్త్ర అధికారి రవివారల అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు రసాయనిక పరికరాలను చూపించి అవగాహన పెంపొందించారు. రసాయనిక శాస్త్రం ద్వారా మేధస్సును పెంపొందించుకోవాలన్నారు. ఈసందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ట్రిపుల్ ఐటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఆంధ్రప్రభ Sat, 03 December 2016
epaper.prabhanews.com//c/15101177

తదితరులున్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో సైన్స్ అవేర్‌నెస్ క్యాంపు

**ముథోల్:** మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో సైన్స్ అవేర్‌నెస్ క్యాంపు నిర్వహించారు. బాసర ట్రిపుల్ ఐటీ ఉపకులపతి ప్రొఫెసర్ సత్యనారాయణ ప్రోత్సాహంతో రసాయన శాస్త్ర విభాగంలో ఆధిపతి డా. రావల రవితో పాటు సుమారు 25 మందితో కూడిన అధ్యాపక బృందం సైన్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ పట్ల విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించి వివరించారు. రాచంద్రమ్, ప్రశాంత్‌రావ్, డా.శోభ, డా.పావని, డా.విఠల్, డా.బి.నివాస్, డా.కాశన్నలతో పాటు ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ముథోల్ ఎంఈవో సదానందం

ఆంధ్రజ్యోతి Sat, 03 December 2016
epaper.andhrajyothy.com//c/15087842